సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
98490 98674
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకోవాలి

అగనంపూడి: ఈ నెల 13న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని జీవీఎంసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గొలగాని అప్పారావు అన్నారు. పెదమడకలో గురువారం నిర్వహించిన 85వ వార్డు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పారదర్శక పాలన అందించే ప్రభుత్వం కోసం ప్రతీ ఓటరు తమ హక్కును వినియోగించుకోవాలని కోరారు. నాయకులు ఎస్.రాజు, సత్యవతి, నాగమణి, పైడిరాజు మాట్లాడారు.

ఇండియా కూటమితోనే స్టీల్‌ప్లాంట్ రక్షణ

సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు



బహిరంగ సభలో ప్రసంగిస్తున్న రాఘవులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ రక్షణకు ఇండియా కూటమికి చెందిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అభ్యర్థించారు. ఉక్కు అమరవీరుల స్థూపం వద్ద గురువారం నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును అమ్మేస్తాం లేదా మూసేస్తామని ప్రకటించి దానికి అనుగుణంగా అడుగులు వేస్తోందన్నారు.దీనికి వ్యతిరేకంగా పోరాడుతున్న సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పి. సత్యారెడ్డి, గాజువాక సీపీఎం అభ్యర్థి ఎం.జగ్గునాయుడు ప్రసంగించారు. కార్పొరేటర్ డాక్టర్ బి. గంగారావు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నర్సింగరావు, నాయకులు డి.ఆదినారాయణ, ఎస్.రామారావు, పి.శ్రీనివాసరాజు, యు.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

• గాజువాక : సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే దేశం, రాష్ట్రంతోపాటు విశాఖ ఉక్కుకు కూడా మేలు జరుగుతుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. గాజువాకలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి మేలు చేసేలా, స్టీల్‌ప్లాంట్‌కు ప్రత్యేకమైన మార్గాన్ని ఇండియా కూటమి మాత్రమే చూపిస్తోందన్నారు. సమావేశంలో సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గునాయుడు, ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గెలిచేది, నిలిచేది జగనన్నే

• వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి అమర్‌నాథ్
• 71,72,73 వార్డుల్లో భారీ ర్యాలీ



ప్రజలకు అభివాదం చేస్తున్న అమర్‌నాథ్



ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

గాజువాక : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమని, ధర్మయుద్ధంలో గెలిచేది.. నిలిచేది జగనన్నే అని ఆ పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవీఎంసీ 71, 72, 73 వార్డుల్లో కార్పొరేటర్లు భూపతిరాజు సుజాత, రాజాన రామారావు, వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమర్‌నాథ్‌కు మద్దతుగా గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సమతానగర్ వద్ద అమర్‌నాథ్ ప్రారంభించారు. అక్కడి నుంచి కర్ణవానిపాలెం, నడుపూరు, వుడా కాలనీ, గొంతినవానిపాలెం, చినగంట్యాడ, సుందరయ్య కాలనీ, దిబ్బపాలెం మీదుగా శ్రీనగర్ బస్టాప్ వరకు కొనసాగింది. యువత అధిక సంఖ్యలో పాల్గొన్న కార్యక్రమంలో అమర్‌నాథ్ స్థానిక ప్రజలకు అభివాదం చేస్తూ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరుతూ ముందుకు సాగారు.

అభివృద్ధికి సహకరించండి

ర్యాలీ ముగింపు సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గాజువాక పర్యటనలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, గాజువాకలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించి జగన్ మోహన్‌రెడ్డిని రెండోసారి కూడా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, తద్వారా గాజువాక అభివృద్ధికి సహకరించాలని కోరారు. గాజువాక దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానన్నారు. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తానని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు చెప్పే అబద్ధాలను నమ్మవద్దని కోరారు. ఈ ప్రాంత మనోభావాలను దెబ్బ తీస్తూ స్టీల్‌ప్లాంట్ విక్రయానికి సిద్ధపడుతోందన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వానికి ఓటు వేస్తే ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు కనుమరుగవుతాయన్నారు. ఓటర్లంతా విజ్ఞతతో ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక పరిశీలకుడు తిప్పల దేవన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసరాజు, నాయకులు రాజాన వెంకటరావు, సిరసపల్లి శ్రీనివాస్, మొల్లి చిన్న, కంది పైడినాయుడు, గొరుసు సత్యంరెడ్డి, బొట్టా సత్యనారాయణ, ఎస్.భగవాన్, చీకటి కమల్, మురళి, గంజి సత్యనారాయణ, బొండా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

87, 86 వార్డుల్లో..

అగనంపూడి: జీవీఎంసీ 87, 86 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్‌నాథ్ రోడ్ షో, బైక్ ర్యాలీ నిర్వహించారు. వడ్లపూడి ప్రధాన రహదారి, కణితి గాంధీ బొమ్మ కూడలి, యాదవ వీధి, గవర వీధి, కాశీపాలెం, ఏడుగుళ్ల జంక్షన్, ముస్తఫా జంక్షన్, కూర్మన్నపాలెం, షకీలా జంక్షన్, రాజీవ్‌నగర్, వుడా ఫేజ్-4,5,6, రాసాలమ్మ కాలనీల వరకు ర్యాలీ సాగింది. అమర్‌నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ గాజువాక సభలో వాస్తవాలు చెప్పిన తరువాత ఓటర్లు వైఎస్సార్‌సీపీపై సానుకూలతతో ఉన్నారని, అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గాజువాకను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి మేనిఫెస్టోను ప్రకటించానని, వాటికి అనుగుణంగా అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి జగన్ అంటే భరోసా, నమ్మకం అనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతోందని, అందుకే రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించుకోడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పల దేవన్‌రెడ్డి, 86, 87, 88 వార్డుల ఇన్‌చార్జిలు దామా సుబ్బారావు, కోమటి శ్రీనివాసరావు, గంర్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు బొద్ద గోవింద్, నాయకులు మెడికల్ బాబు, పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.



రోడ్ షోలో పాల్గొన్న అమర్‌నాథ్



బైక్ ర్యాలీలో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు

అమర్‌నాథ్‌కు నార్త్ ఇండియన్ల మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న సురేఖ

పెదగంట్యాడ: సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సహకరించాలని అమర్‌నాథ్ సోదరి సురేఖ కోరారు. 76వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకుడు మంత్రి శంకరనారాయణ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి వార్డులో నివసిస్తున్న ఉత్తర భారతీయులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అమర్‌నాథ్‌కు అందరూ మద్దతుగా నిలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. దొడ్డి రమణ, చిక్కా సత్యనారాయణ, రంభ నారాయణమూర్తి, తాటికొండ జగదీష్, ఉమేష్ సింగ్, జితేంద్ర సింగ్, వర్మ పాల్గొన్నారు.

ప్రచారంలో ఉక్కు ఉద్యోగులు

ఎన్నికల అధికారులకు ఫిర్యాదు

అగనంపూడి: ప్రభుత్వరంగసంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్న అగనంపూడికి చెందిన జనసేన, టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని అగనంపూడి వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు. స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగం చేస్తూ టీడీపీ కూటమి తరఫున ర్యాలీలు, ప్రచారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



జనసేన, టీడీపీ తరఫున ప్రచారం చేస్తున్న ఉక్కు ఉద్యోగులు

చర్చలు మళ్లీ విఫలం



అదానీ గంగవరం పోర్టు యాజమాన్య ప్రతినిధులతో చర్చిస్తున్న కార్మికులు

పెదగంట్యాడ: గంగవరం పోర్టు అధికారులు, కార్మికులతో గురువారం నిర్వహించిన చర్చలు మళ్లీ విఫలమయ్యాయి. తమ డిమాండ్ల సాధన కోసం అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో చర్చలు సాగించాలని అదానీ గంగవరం పోర్టు లిమిటెడ్‌ను హైకోర్టు ఆదేశించడంతో ఈ సమావేశం నిర్వహించారు. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ డైరెక్టర్ జీజే రావు, పోర్టు సీఈవో అమిత్ మాలిక్ కార్మికులను చర్చలకు ఆహ్వానించారు. తమ డిమాండ్లునెరవేర్చే వరకు స్టీల్‌ప్లాంట్‌కు కార్గో సరఫరాతో సహా కార్యకలాపాలను తిరిగి ప్రారంభించానికి ఆర్ అండ్ ఆర్ కార్మికులు నిరాకరించారు. దీంతో సమావేశం ముగిసింది.

అమర్ ప్రచారానికి అపూర్వ స్పందన



అమర్‌నాథ్, అప్పలరామ్మూర్తి,లతీష్‌లను పూలమాలతో సన్మానిస్తున్న గ్రామ పెద్దలు



మహిళకు వైఎస్సార్ సీపీ కరపత్రం అందిస్తున్న అమర్‌నాథ్

తరలివచ్చిన మింది గ్రామం

అక్కిరెడ్డిపాలెం: ఎన్నికలు సమీపించడంతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గురువారం తన స్వగ్రామం 68వ వార్డు మిందిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మింది గ్రామం యావత్తు అమర్‌నాథ్‌తో అడుగులు కలిపింది. ప్రతీ ఇంటి నుంచి కుటుంబం మొత్తం వచ్చి అమర్‌ను పూలవర్షంతో ముంచెత్తారు. తన స్వగ్రామం కావటంతో అందరినీ ఆప్యాయంగా చిరునవ్వుతో పలకరిస్తూ, కరపత్రాలను అందజేస్తూ గ్రామం అంతా కలియతిరిగారు. అమర్ మాట్లాడుతూ మింది గ్రామం అంటే తన తాత దివంగత గుడివాడ అప్పన్న, తండ్రి దివంగత గుడివాడ గురునాథరావు జ్ఞాపకాలని అన్నారు. వారి వారసుడిగా అభివృద్ధి చేపడతానని చెప్పారు. దీనిపై స్పందించిన గ్రామస్తులు అమర్‌ను గెలిపించుకుంటామన్నారు. అమర్‌నాథ్ పెదనాన్న, వైఎస్సార్‌సీపీ సీఈసీ మెంబర్ గుడివాడ అప్పలరామ్మూర్తి, అమర్‌నాథ్ సోదరుడు, 68వ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్‌లను గ్రామస్తులు పూలమాలలతో సన్మానించారు. ప్రచారంలో అమర్‌నాథ్ భార్య హిమ గౌరి, సోదరి సురేఖ, కార్పొరేటర్ గుడివాడ అనూష, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య, నాయకులు ఈటి శ్యామలరావు, ఈటి శ్రీరాములు, ఓ.వెంకటరావు, జీలకర్ర నాగేంద్ర, సంగ్రాన సూకరాజు, వరదాడ వెంకటరమణ, గుడివాడ శ్రీనివాసరావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ, నిర్మలా సీతారామన్‌లపై కేసులు పెడతా

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి



గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కేసులు పెట్టనున్నట్టు కాంగ్రెస్ పార్టీ విశాఖ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి తెలిపారు. గాజువాకలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. లక్షల కోట్ల విలువైన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అత్యంత తక్కువ ధరకు ఎలా లెక్కించారో, ఇందులో ఎలాంటి వ్యవహారాలు నడిచాయో విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిశ్రమను విక్రయించాలన్న ఆలోచన ఎవరిదో, ఎవరి కోసం అమ్మేయాలనుకున్నారో చెప్పాలన్నారు. ఎన్నికల అనంతరం కూడా విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ఆ పోరాటంలో భాగంగా నిర్మలా సీతారామన్‌పై, మోదీపై కేసులు పెడతానని చెప్పారు. ప్రతిపక్షాలపై చిన్నచిన్న వ్యవహారాలకే కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తున్న బీజేపీ నేతలు స్టీల్‌ప్లాంట్‌లాంటి పెద్ద పరిశ్రమ విషయంలో వ్యవహరిస్తున్న తీరు దిగ్భ్రాంతికరంగా ఉందని, దీనిపై విచారణ జరిగి తీరాల్సిందేనని అన్నారు. కాగా, విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆవిర్భావం, ప్రస్తుత పరిస్థితిపై తాను గద్దర్‌తో కలిసి సినిమా తీశానని, అది ఎన్నికల తర్వాత విడుదల కానుందని పేర్కొన్నారు.

అమర్ గెలుపుతో మరింత అభివృద్ధి



87వ వార్డులో ప్రచారం చేస్తున్న సురేఖ



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ అనూష

అగనంపూడి: గాజువాక సమగ్రాభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సోదరి సురేఖ అన్నారు. 87వ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కణితి, వడ్లపూడి నిర్వాసిత కాలనీల్లో నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ అమర్‌నాథ్ రూపొందించిన ప్రత్యేక మేనిఫెస్టో అమలుతో గాజువాక మోడల్ నియోజకవర్గంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు జెర్రిపోతుల ఈశ్వరరావు, ఇల్లపు ఈశ్వరరావు, కర్రి రాంబాబు, ఏకాశినాయుడు, కోమటి రమాదేవి, పోలేటి సూరప్పారావు, బొండా గోవిందరాజులు, వడ్లపూడి ఈశ్వరరావు, కర్రి అప్పారావు, కాంద్రేగుల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

68వ వార్డులో..

అక్కిరెడ్డిపాలెం: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్‌ను గెలిపించుకుని గాజువాకను మరింత అభివృద్ధి చేసుకుందామని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష అన్నారు. అక్కిరెడ్డిపాలెం గ్రామంలోని మహిళలతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్థానికుడైన అమర్‌ను గెలిపించుకుంటే అందుబాటులో ఉంటారని, సమస్యలను వెంటనే పరిష్కరిస్తారన్నారు.



ప్రచార పర్వం



87వ వార్డు కణితి ముస్లిం వీధి, దుర్గా వాటర్ ప్లాంట్ ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు కోమటి రమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మహిళలు - అగనంపూడి



86వ వార్డు రాజీవ్‌నగర్, రాసాలమ్మ కాలనీల్లో వైఎస్సార్ సీపీ నాయకుడు మాటూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ శ్రీమతి హిమగౌరి - అగనంపూడి



వైఎస్సార్‌సీపీకి మద్దతుగా 79వ వార్డులోని అపార్ట్‌మెంట్లలో ప్రచారం చేస్తున్న పార్టీ వార్డు ఇన్‌చార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు, గుర్రం శ్రీను, జెర్రిపోతుల సమర, మామిడి శ్రీను, రాము - అగనంపూడి



85వ వార్డు శనివాడ ఎస్సీ కాలనీ, దిబ్బపాలెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు యలమంచిలి అప్పారావు, బొట్టా గంగరాజు, శీరంశెట్టి గోవిందరావు, తోటాడ చంద్రమౌళి - అగనంపూడి



వైఎస్సార్‌సీపీకి మద్దతుగా 73వ వార్డు ఆదర్శగ్రౌండ్‌లో ప్రచారం చేస్తున్న మార్టుపూడి పరదేశి తదితరులు - పెదగంట్యాడ



వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ 75వ వార్డు నీలాపువీధి, ముసలినాయుడుపాలెంలో మాజీ కౌన్సిలర్ కొయ్య భారతి ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్న మహిళలు - పెదగంట్యాడ



స్టీల్‌ప్లాంట్ సెక్టార్-3లో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి రావాడ శివ నేతృత్వంలో ప్రచారం చేశారు. సెక్టార్-1లో మాజీ కౌన్సిలర్ వరలక్ష్మి ప్రచారం చేశారు. - ఉక్కునగరం

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
గాజువాక
✆ 7997958388, 9912440606

తులసీ దళాలంకరణలో తిరుమలేశుడు

భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవ

అక్కిరెడ్డిపాలెం: శీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలో కొలువైయున్న తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో గురువారం తిరుప్పావడ సేవ నిర్వహించారు. పులిహోరను రాశులుగా పోసి తిరుమలేశునికి నివేదించారు. ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా తిరుమలేశుని తులసీ దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.



Format C-1
(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Pubic Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name and Address of candidate: A.V.S.S. AMARNATH GUDIVADA, Door No. 2-25-16, Mindi Village and Post, Visakhapatnam - 530012, Andhra Pradesh

Name of Political Party : YUVAJANA SHRAMIKA RYTHU CONGRESS PARTY

Name of Election : LEGISLATIVE ASSEMBLY, ANDHRA PRADESH

Name of Constituency : 25 - GAJUWAKA

I, A.V.S.S. AMARNATH GUDIVADA (name of the candidate), a candidate for the above mentioned election, declare for pubic information the following details about my criminal antecedents:

Sl. No.	Pending Criminal Cases				Details about cases of conviction for criminal offences	
	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of the Court & Date(s) of Order(s)	Description of Offence(s) and Punishment imposed
1	II A.C.M.M. Court Visakhapatnam	C.C. No. 8/2021	Under trial process	U/S 447, 186, 290 R/W 34 IPC (PT) Trespass	Not Applicable	Not Applicable
2	II A.C.M.M. Court Visakhapatnam	C.C. No. 9/2021	Under trial process	U/S 309 IPC Attempt to suicide (hunger strike)	Not Applicable	Not Applicable
3	VI MM for Railways cum VI Addl. Junior Civil Judge Visakhapatnam	C.C. No. 293/ 2022	Under trial process	U/S 147 & 174(A) Rly. Act Trespass into railway track and rail roko	Not Applicable	Not Applicable

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

A.V.S.S. AMARNATH GUDIVADA